క్లుప్తంగా

చోళసముద్రంలో కార్డెన్ సెర్చ్


కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

లేపాక్షి: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మంగళవారం లేపాక్షి మండలం చోళసముద్రం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రూరల్ సీఐ ఈరన్న ఆధ్వర్యంలో ఎస్ఐ గోపి, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీతో నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టామని సీఐ తెలిపారు.

నేడు ఆత్మీయ సమావేశం

గోరంట్ల: మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో బుధవారం స్థానిక రంగమహల్ ఫంక్షన్ హాల్ మంత్రి ఉషశ్రీచరణ్ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

పెనుకొండ: పట్టణంలోని మడకశిర రోడ్డులోని గోల్డెన్ ఎంపైర్ కళ్యాణ మంటపంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మంత్రి ఉషశ్రీచరణ్ సమీక్ష సమావేశం నిర్వహిస్తారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు


ప్రజలకు సూచనలిస్తున్న సీఐ మనోహర్

మడకశిరరూరల్: అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐలు మనోహర్, రాజ్‌కుమార్ హెచ్చరించారు. హరేసముద్రం గ్రామంలో మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానం ఉన్న వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. రికార్డులు లేని పలు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌటింగ్ నేపథ్యంలో భాగంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. లూజ్‌గా పెట్రోలు విక్రయించకూడదన్నారు.

బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

హిందూపురం టౌన్: హిందూపురం ఆర్టీసీ డిపో నుంచి బెంగళూరుకు వెళ్లే 8 గంటలు, 9 గంటల సర్వీసులను రద్దు చేయడం సరికాదు. వెంటనే పునరుద్ధరించాలని ఎస్ఎంయూఏ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డిపో మేనేజర్‌కు కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

గోరంట్లలో దొంగతనం


బీరువాలోని బట్టలు చెల్లా చెదురు చేసిన దొంగలు

గోరంట్ల: స్థానిక పులేరు రోడ్డులోని నేత కార్మికుడు వడ్డే కిష్టప్ప ఇంట్లో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. సీఐ సుబ్బరాయుడు వివరాలమేరకు... వడ్డే కిష్టప్ప కుటుంబ సభ్యులతో కలసి వెంకన్న దర్శనం కోసం తిరుపతికి వెళ్లారు. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి దొంగలు ఇంటితాళం పగలగొట్టి బీరువాలోని 50 గ్రాముల రెండు నక్లెసలు, నాలుగు జతల కమ్మలు, రెండు ఉంగరాలు దోచుకెళ్లారు. కిష్టప్ప మామ చిన్నప్పయ్య పోలీసులకు మంగళవారం ఉదయం సమాచారం అందించారు. సీఐ సుబ్బరాయుడు సిబ్బందితో వెళ్లి క్లూస్ టీమ్‌కు సమాచారం అందించి విచారణ చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో గావు ఉత్సవం


చౌడేశ్వరీదేవిని ఊరేగిస్తున్న దృశ్యం

లేపాక్షి: మండలంలోని కొటిపి గ్రామంలో వెలిసిన చౌడేశ్వరిదేవి అమ్మవారికి మండలంలోని సడ్లపల్లి గ్రామంలో గ్రామస్తులు మంగళవారం గావు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే చౌడేశ్వరీదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఇంటి నుంచి జ్యోతులను వెలిగించి ఆలయం వరకూ తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారిని ఊరేగించారు.

ఎన్నికల ఫలితాల్లో జయం మనదే


రొద్దం: వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


పరిగి: సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

- గత ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ సాధిస్తాం
- కౌంటింగ్ తర్వాత టీడీపీ నాయకులు కనిపించరు
- సమీక్షా సమావేశంలో మంత్రి ఉషశ్రీచరణ్

పరిగి: 'సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలన్నీ ఏకమై పోటీ చేశాయి. ఎవరెన్ని జెండలతో జతకట్టినా గెలుపు మాత్రం వైఎస్సార్ సీపీదే' అని రాష్ట్ర మంత్రి, పెనుకొండ అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఆమె పరిగి మండలానికి మంగళవారం విచ్చేశారు. మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ కళ్యాణ మండపంలో మంత్రి ఆధ్వర్యంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ సరళితో పాటూ గ్రామాల్లో జరిగిన ఓటింగ్ చర్చించారు. ప్రతి గ్రామ పంచాయతీలో అత్యధిక మెజార్టీ సాధించబోతున్నామని, జగనన్న సంక్షేమ రాజ్యానికి ప్రజలు మరోసారి పట్టం కట్టబోతున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల పనితీరును ప్రశంసించడంతో పాటూ పార్టీ కేడర్‌లో నూతనుత్తేజం నింపారు.

చరిత్ర తిరగరాయడం ఖాయం

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరిగిన పోలింగ్‌లో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేయడానికి ఆసక్తి చూపడం నూతన ఒరవడికి నాంది అని మంత్రి ఉషశ్రీచరణ్ తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటలకే భారీగా క్యూలైన్లలో ఉండి ఓటేయడం హర్షణీయమన్నారు. సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలన్న లక్ష్యంతోనే మహిళలు కసితీరా ఓటేశారన్నారు. గత చరిత్రను తిరగరాసే విధంగా ఈసారి ఫలితాలు ఉండబోతున్నాయన్నారు. రాష్ట్రంలో 151 సీట్లకు పైగా వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కూటమి కుట్రలను జనం నమ్మలేదు

బీజేపీ, టీడీపీ, జనసేనా పార్టీల కుట్రలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదని, కేవలం తమకు మంచి చేసిన నాయకుడికి పట్టం కట్టాలని నిర్ధారించుకుని వైఎస్సార్‌సీపీకే ఓటు వేశారని మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో తాను గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీపీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సర్పంచ్ లక్ష్మీదేవి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మారుతీస్వామి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, మాజీ కన్వీనర్ జయరాం, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులకు అండగా ఉంటా..

సోమందేపల్లి: స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మంత్రి ఉషశ్రీచరణ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పెనుకొండ కోటపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన మెచ్చి అన్ని వర్గాల ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేశారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు అబద్ధపు ప్రచారం నమ్మవద్దని జూన్ 4న జరిగే కౌంటింగ్‌లో వైఎస్ఆర్‌సీపీ గెలుపు ఏకపక్షంగా ఉండబోతోందన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ సభ్యుడు అశోక్, వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమాకాంతరెడ్డి, కంబాలప్ప, లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో చైర్మన్ ఆదినారాయణరెడ్డి, సర్పంచులు అంజినాయక్, కిష్టప్ప, పరంధామ, సోము, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగభూషణంరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు జై కొట్టారు

రొద్దం: సంక్షేమ పాలనకు ఓటర్లు జై కొట్టారని, ప్రత్యేకించి మహిళా ఓటింగ్ పెరగడమే దీనికి నిదర్శనమని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పెన్నానది ఒడ్డున ఉన్న రుద్రపాద ఆశ్రమం వద్ద ఎన్నికల పోలింగ్‌పై వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ జూన్ 4 వ తేదీ వరకూ టీడీపీ నేతలు ఆనందంగా ఉంటారని, కౌటింగ్ తరువాత వారు ఎక్కడా కనబడరన్నారు. అన్ని నేషనల్ సర్వేలు వైఎస్సార్‌సీపీకే జనం పట్టం కట్టబోతున్నారని చెబుతున్నాయన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని అందరికీ పేరు పేరునా పాదాభివందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు అక్కులప్ప, ఎస్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ తిమ్మయ్య, బి.నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిలకల రవి, సి.నారాయణరెడ్డి, న్యాయవాది అశ్వర్థనారాయణ, మారుతిరెడ్డి, నరసింహులు, రాజగోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సజావుగా సర్వసభ్య సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఓ జయమ్మ

పెనుకొండ: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గీత అధ్యక్షత జరిగిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. ముందుగా ఇటీవల మరణించిన జెడ్పీటీసీ సభ్యుడు గుట్టూరు శ్రీరాములుకు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. మండల అభివృద్ధికి శ్రీరాములు చేసిన సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ గీత పేర్కొన్నారు. ఆయన మన మధ్యలేకున్నా సేవలు కలకాలం గుర్తుంటాయన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. హౌసింగ్ ఏఈ శ్రీనాథ్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. ఇంటి స్థలం పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్ఆర్ఈజీ ఏపీఓ జయమ్మ మాట్లాడుతూ ప్రతి కూలీకి పనులు కల్పించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీలు చంద్రకళ, రామాంజినేయులు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వేడుకలా ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు


అలంకరణలో ఆంజనేయస్వామి

హిందూపురం: మండలంలోని సంతేబిదనూర్‌లో వెలసిన ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం స్వామివారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. అలాగే సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను పల్లకీలో కొలువుదీర్చి ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపంలో సీతారాముల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈఓ నరసింహరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ మరోసారి సీఎం కావడం ఖాయం


వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి విలేకర్లతో మాట్లాడుతున్న ఈరలక్కప్ప

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని మడకశిర అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప అన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, రంగేగౌడ్ తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రమంతా వైఎస్సార్‌సీపీ గాలి వీచిందని, అందుకే భారీగా పోలింగ్ శాతం పెరిగిందని చెప్పారు. గతంలో కంటే ఎక్కువ సీట్లను వైఎస్సార్‌సీపీ దక్కించుకుంటుందన్నారు. వైఎస్ జగన్ మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని పేర్కొన్నారు. టీడీపీ పని అయిపోయిందని, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కాబోతున్నాయని స్పష్టం చేశారు. మడకశిర నుంచి తాను భారీ మెజార్టీతో గెలువబోతున్నట్లు వెల్లడించారు. తన గెలుపు కోసం నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కష్టపడి పని చేశారని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. మడకశిర జెడ్పీటీసీ సభ్యుడు జమ్మానిపల్లి మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరాజ్, హనుమంతప్ప, నరసింహమూర్తి, మంజు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం


నింకంపల్లిలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


విద్యానగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

హిందూపురం: పట్టణంలోని నింకంపల్లిలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నృసింహుని జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం పల్లకీలో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. మరోవైపు

లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

పట్టణంలోని విద్యానగర్‌లో వెలసిన లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పదో వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రాకారోత్సవం చేశారు. అనంతరం భక్త జన సందోహం నడుమ కల్యాణోత్సవం జరిపించారు.

వైభవంగా జ్యోతుల ఉత్సవం


జ్యోతులతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

గుడిబండ: మండల పరిధిలోని జీఎస్ తండాలో వెలసిన మారెమ్మదేవికి మంగళవారం జ్యోతుల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో జ్యోతులను సమర్పించారు. మారెమ్మదేవి ఉత్సవానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్, రంగధామ, తిమ్మన్న, మూర్తి, వసీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వేంకటరమణస్వామి కల్యాణోత్సవం

మడకశిర: పట్టణంలోని లక్ష్మీ వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేంకటరమణ స్వామి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. బుధవారం శ్రీవారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గురువారం బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

హిందూపురం అర్బన్: పట్టణంలోని చిన్న మార్కెట్ వద్ద మంగళవారం ఓ ప్రైవేట్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో హిందూపురం మండలం బాలంపల్లికి చెందిన శ్రీనివాసరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతన్ని హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం బెంగళూరు తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా గోపుర కలశ ప్రతిష్ట


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిర: పట్టణంలోని దిగువపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం విమాన గోపుర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. విమాన గోపుర కలశాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. హోమం నిర్వహించి కలశ ప్రతిష్టాపన చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోపి, ఆర్య వైశ్య సంఘం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోరుగా వర్షం



రొద్దం: ఎస్సీ కాలనీలో కూలిన ఇంటిని చూపుతున్న బాధితుడు

మడకశిర: నియోజకవర్గాన్ని సోమవారం రాత్రి కూడా వర్షాలు ముంచెత్తాయి. అన్ని మండలాల్లో కూడా వర్షాలు పడ్డాయి. దీంతో పెద్ద ఎత్తున వంకలు ప్రవహించాయి. చెక్ డ్యామ్‌లకు నీటి కళ వచ్చింది. పలు చెరువుల్లోకి స్వల్పంగా నీరు చేరింది. సోమవారం రాత్రి మడకశిర మండలంలో 12.6, అమరాపురం మండలంలో 41.6, గుడిబండ మండలంలో 9.4, రొళ్ల మండలంలో 15.4, అగళి మండలంలో 16.2 మి.మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు

అగళి: మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి అగళి ఎస్సీ కాలనీలోని నాగరాజు, రంగమ్మ దంపతుల ఇల్లు కూలింది. ఓ గదిలోని పైకప్పు కూలడంతో ఇంటి వారు బెంబేలెత్తిపోయారు. ఆ సమయంలో ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

రొద్దం: మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అశ్వర్థప్ప కుమారుడు బాబుకు చెందిన ఇంటి పైకప్పు కూలింది. కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా వారి పక్కనే పైకప్పు కూలడంతో ప్రాణాపాయం తప్పింది. తమకు ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కూలిన ఇంటిని రెవెన్యూ అధికారులు పరిశీలించారు.


అగళిలో వర్షాని కూలిన ఇంటిపై కప్పు


మధూడిలో సువర్ణముఖి చెక్‌డ్యాంలోకి చేరిన వర్షపు నీరు


నీటితో కళకళలాడుతున్న ఆలూడి చెరువు

ఈరలక్కప్ప గెలుపు నల్లేరు మీద నడకే..

మడకశిర: మడకశిరలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప గెలుపు నల్లేరుమీద నడకేనని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి వైఎన్ రవిశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈరలక్కప్ప భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఈరలక్కప్పకు భారీ గెలుపును అందించనున్నాయన్నారు. ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు కూడా మడకశిర నియోజకవర్గంలో భారీ మెజార్టీ రానున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మరోసారి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

బాలికలు ఉన్నతస్థాయికి ఎదగాలి

రొళ్ల: మండల కేంద్రంలోని బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళలు, వివిధ పాఠశాలలో చదువుతున్న బాలికలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఏటీఎల్ ఓబుశేష్, టీం టీడర్ ఆదినారాయణ తదితరులు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలికలను ఇంటి పనులకు పరిమితం చేయకుండా చక్కగా విద్యను అభ్యసించే విధంగా చేస్తే ఉన్నతస్థాయికి చేరుతారన్నారు.